క్లుప్తంగా

పేదలకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి



ఆర్మూర్‌టౌన్: ఇళ్లు లేని పేదలకు వెంటనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి అన్నారు. పట్టణంలోని సుభాష్‌నగర్‌లో బుధవారం ఆయన బీజేపీ పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్‌తో కలిసి పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. జీవీ మాట్లాడుతూ.. స్థలం ఉన్న నిరుపేదలకు రూ. 6లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు పాలెపు రాజు, శ్రీనివాస్ రెడ్డి, మందుల బాలు, సాయికుమార్, పులి యుగంధర్, ప్రశాంత్ పాల్గొన్నారు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మోర్తాడ్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేసి రక్షణ పొందవచ్చని మోర్తాడ్ ఎస్సై అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. మోర్తాడ్ జూనియర్ కళాశాలలో బుధవారం పోలీసు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలను అరికట్టడం, ఇతర అసాంఘిక చర్యలను అరికట్టడానికి పోలీసులకు అందరు సహకరించాలన్నారు. ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నియామకం



వేల్పూర్: వేల్పూర్ మండల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా అక్లూర్ గ్రామానికి చెందిన మజీద్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం ఆయనకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి నియామకపత్రం అందజేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడిభాగ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, కార్యదర్శి దామోదర్‌గౌడ్,స్వరూపగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లిలో ఏబీ స్విచ్ ఏర్పాటు చేయాలి

రుద్రూర్: మండలంలోని చిక్కడపల్లి గ్రామంలో స్ట్రీట్ లైన్ డైరెక్ట్‌గా ఉన్నందున వీధి బల్బ్‌లు నిరాంతరాయంగా వెలుగుతున్నాయని సర్పంచ్ పుష్పలత రమేష్ తెలిపారు. ఈమేరకు బుధవారం ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్‌కు వారు ఫిర్యాదు చేశారు. వెంటనే ఏబీ స్విచ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

సమస్యలపై ప్రధానికి లేఖ

రుద్రూర్: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించాలని ప్రధాని నరేంద్రమోదీకి బుధవారం వర్ని ఉమ్మడి మండల సీపీఎం కార్యదర్శి నన్నేసాబ్ లేఖ రాశారు. అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, జీపీ వర్కర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి, సమస్య పరిష్కారించాలని లేఖలో కోరారు.

చర్యలు తీసుకోవాలి

నవీపేట: మండల కేంద్రంలోని సంత ప్రాంగణంలో యథేచ్ఛగా నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బీజేపీ నాయకులు పిల్లి శ్రీకాంత్, రాము, బాల గంగాధర్‌రెడ్డి, గణేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన దర్గా



రెంజల్(బోధన్): రెంజల్ శివారులోని సయ్యద్ మీరా దాతర్ అలీ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. గురువారం నుంచి రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. భక్తుల కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పారిశుధ్యంపై పట్టింపేది!

- కుంటల్లో నిలిచిన మురికినీరు
- దుర్గంధభరితంగా పరిసరాలు
- బాల్కొండ మండల కేంద్రంలో దుస్థితి



బాల్కొండలోని బ్రహ్మపురి వీధిలో కుంటలో నిలిచిన మురికి నీరు

బాల్కొండ: మండలకేంద్రంలోని పలు కాలనీల్లో డ్రెయినేజీలు, కుంటల్లో మురికినీరు నిలిచిఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీల్లో పూడికను తొలగించకపోవడంతో నీరు నిలిచి, పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు వృద్ధి చెంది, ప్రజలు రోగాలబారిన పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

స్పెషల్‌డ్రైవ్ చేపట్టినా..

వర్షాకాలం ప్రారంభానికి ముందే పలు గ్రామాల్లో మురికి కాలువలను పరిశుభ్రం చేయుట కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బాల్కొండ మండల కేంద్రంలో కూడ నిర్వహించారు. కానీ నామమాత్రంగా పనులు నిర్వహించారనే ఆరోపణాలున్నాయి. గతంలో మండల కేంద్రంలో పలువురు డెంగీ బారీన పడ్డారు. ప్రస్తుతం మురికి నీరు కుంటల్లో నిలవడం వల్ల మళ్లీ రోగాలబారిన పడుతామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వానాకాల సీజన్‌లో భారీ వర్షం కురుసింది. మోస్తారు నుంచి భారీ వర్షం కురిసిన తొలి వానాకే కుంటల్లో నీరు నిలిస్తే, రానున్న సీజన్‌లో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఎంటాని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి కాలువల్లో పూడికను వెంటనే తొలిగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మురికి కాలువ వెంబడి దోమల నివారణ మందులను పిచికారి చేయాలని కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది..



మురికినీరు అంతా వచ్చి ఇంటి పక్కన కుంటలో నిలుస్తుంది. దీంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇంటి పక్కనే మురికినీరు ఉండటంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

– బట్టు బాలమణి, బాల్కొండ

పట్టించుకోవడం లేదు..



కాలనీలో మురికి కాలువలు లేక నీరు ఇంటి పక్కన కుంటల్లో నిలుస్తుంది. సమస్యను పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. పిల్లలు అటువైపు పోతు ఆ బురద ఊబిలో కురుకుపోతున్నారు. ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టాలి.

– లత, బాల్కొండ

కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



ఎడపల్లిలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఎడపల్లి(బోధన్): గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ బోధన్ చక్కెర కర్మాగారాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే వందరోజుల్లోనే తెరిపిస్తానని హామీ ఇచ్చి, ఇప్పటికీ నెరవేర్చలేరని, వెంటనే కేసీఆర్ హామీలను అమలుచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎడపల్లిలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయమని, ప్రజలందరూ బీజేపీ ప్రభుత్వం రావాలని కోరుతున్నారన్నారు. అనంతరం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. నాయకులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, కూరెళ్ల శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు కోలా ఇంద్రకరణ్, సాయిలు, రాజ్యలక్ష్మి హనుమంతు, సూర కిరణ్, మల్లెపూల శ్రీనివాస్, పెసరి ఆంజనేయులు పాల్గొన్నారు.

కల్లెడ సర్పంచ్‌కు బిల్లులు మంజూరు చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం కల్లెడ సర్పంచ్ లావణ్య రూ.20 లక్షలతో గ్రామంలో అభివృద్ధి చేపట్టడంతో బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు కొత్తూర్ గిరీష్, నాయకులు బుధవారం తహసీల్దార్ దత్తాత్రికి వినతిపత్రం అందజేశారు. నాయకులు మల్లయ్య, మహేష్, హరీష్, సుభాష్, రాజా రెడ్డి, శ్రీనివాస్, నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు



కొత్తపల్లిలో బూత్ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్ధాపూర్‌లో..

మాక్లూర్: మండలంలోని కొత్తపల్లి, చిక్లి, మాక్లూర్ గ్రామాలలో బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం ఆధ్వర్యంలో బూత్‌కమిటీలను ఏర్పాటు చేసి నియామకపు పత్రాలను అందజేశారు. బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని బూత్ కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. నాయకులు చింత మల్లారెడ్డి, సర్పంచ్‌లు సుబ్బారావు, అశోక్‌రావు, దీమేర శ్రీకాంత్, చిక్లి మాజీ సర్పంచ్ వెంకట్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ బూత్‌స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బూత్‌స్థాయి నాయకులను ఎన్నుకుని నియామక పత్రాలను అందజేశారు. నాయకులు ఎర్రంముత్యం, మూడ మహేందర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు నూతనంగా బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. సర్పంచ్ గడ్డం సరోజనగంగారెడ్డి, నాయకులు ఇట్టేడి లింగారెడ్డి, గణేష్, లోకముత్యంరెడ్డి, రాజుశ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ అనూష పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జికి సన్మానం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం హైదరాబాద్‌లో హైకోర్టు న్యాయమూర్తి, భవన నిర్మాణ కమిటీ సభ్యుడు జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను శాలువతో సత్కారించారు. ఆర్మూర్ కోర్టు నూతన భవనంపై అదనపు నిర్మాణం, అదనపు జిల్లా జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పోస్టును భర్తీచేయాలని వారు జడ్జిని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సరసం చిన్నరెడ్డి, న్యాయవాదులు తులసిదాస్, గంగాధర్, కిష్టయ్య, శ్రీనివాస్, శ్రీధర్, జీవన్, అరుణ్, సుకేష్, రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి





ఆలూర్‌లో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు.. మోస్రాలో..

పెర్కిట్(ఆర్మూర్)/రుద్రూర్/నవీపేట: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో బీజేపీ నాయకులు బుధవారం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆయన సేవలను కొనియాడారు. నాయకులు కొత్తూర్ గిరీష్, మహేష్, హరీష్, ప్రశయ్‌తేజ్, సురేష్ గౌడ్, రాజా రెడ్డి, శ్రీనివాస్, నర్సారెడ్డి, సుభాష్, నాగరాజు, గుత్ప భూపాల్‌రెడ్డి, స్వామిగౌడ్, సాయిలు, సుదర్శన్‌గౌడ్, లింగం, శంకర్, యోగి శ్రీనివాస్, వినోద్, శ్రీహరి, పోతన్న, శ్రీధర్ రెడ్డి, ద్యాగసరిన్, ఆనంద్, శ్రీనివాస్‌గౌడ్, గణేష్, రాము, బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



నవీపేటలో..

పిరమిడ్ నిర్మాణానికి విరాళం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లోని నవనాథ సిద్దుల గుట్టపై నిర్మిస్తున్న నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం నిర్మాణానికి మండలంలోని అంకాపూర్‌కు చెందిన కూనిటింటి గంగారెడ్డి–గంగుబాయి దంపతులు బుధవారం రూ.6లక్షల 28వేలు విరాళంగా అందజేశారు. పీఎస్ఎస్ఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నల్ల గంగారెడ్డి, సభ్యులు సాయికృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, నారాయణ, నర్సయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ప్రో త్సాహక నగదు బహుమతులు అందజేశారు. హెచ్ఎం హరిత, వీడీసీ అధ్యక్షుడు గణపతి, సాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో ఎస్ఎల్ఐ మృతి



గంగాధర్ (ఫైల్)

బాల్కొండ: రెంజర్ల సబ్ స్టేషన్‌లో ఎస్ఎల్ఐగా విధులు నిర్వర్తించే మాలేపు గంగాధర్ (60) అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు.

సెల్‌ఫోన్ అప్పగింత

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్‌గాస్ గత నెల 29న సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఫోన్‌ను గుర్తించి, బాధితుడికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై సందీప్, కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలి

ఖలీల్‌వాడి: జిల్లాలో మూతపడిన రెండు చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీలను తెరిపించాలనే డిమాండ్‌పై నేడు చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు నాగయ్య, కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి చిన్నయ్య, దుర్గాప్రసాద్ గౌడ్, గంగ సాయిలు పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయంలో సర్వే

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ఖిల్లా రామాలయంలో బుధవారం శిఖర నిర్మాణం కోసం స్థపతులు, ఇంజనీర్లు సర్వే చేసి, కొలతలు తీసుకున్నారు. ఎమ్మెల్సీకవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయశాఖకు సంబంధించిన స్థపతులు, ఆర్కిటెక్ట్ ఇంజనీర్లు ఖిల్లా రామాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగ వారు ఆలయంతోపాటు, ఆలయం మెట్ల ప్రారంభం వద్ద ఉన్న మకరతోరణం కొలతలు తీసుకున్నారు. 44వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్‌పూర్ గేట్ వద్ద కూడలిలో డిచ్‌పల్లి ఖిల్లా రామాలయ మకరతోరణం ఏర్పాటు చేయనున్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు





బాల్కొండలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి.. బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నేతలు

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- బాల్కొండ మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

బాల్కొండ: రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం, మండలంలోని కిసాన్‌నగర్‌లో బుధవారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమాన్ మందిరం లేని ఊరు లేకపోవడం ఎంత నిజమో... కేసీఆర్ పథకం అందని ఇళ్లు లేకపోవడం కూడ అంతే నిజమన్నారు. రాష్ట్రంలోలో పదేళ్లలో వంద సంవత్సరాల్లో చేపట్టే ప్రగతిని చేపట్టమన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నేతల మాటాలు నమ్మవద్దన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని ధీమావ్యక్తం చేశారు. అంతకుముందు మంత్రికి కిసాన్‌నగర్ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మంత్రి పర్యాటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కిసాన్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖకార్యలయాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీపీ లావణ్య, జెడ్పీటీసీ దాసరి లావణ్య, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్‌లు సునీత, తులసీపాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

కమ్మర్‌పల్లి: మండలంలోని నాగాపూర్, నర్సాపూర్ గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ, వివిధ సంఘాలకు చెందిన సుమారు 300 మంది బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వేల్పూర్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్, నాయకులు చిన్నారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి



ఆర్మూర్‌లో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే కమ్రబద్ధీకరించాలని మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాబురావు డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్మూర్, ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ధర్నాకు బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి మద్దతు పలికారు. కార్మికులు రవి, గంగామోహన్, రాహుల్, అశోక్, ద్యాపల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

'కలెక్టర్ విచారణ చేపట్టాలి'

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని లక్కంపల్లి గ్రామంలో పనులు చేపట్టకుండాలనే బిల్లులు మంజూరు చేస్తున్నట్లు ఉప సర్పంచ్ మాయాపురం శ్రీనివాస్ ఆరోపించారు. ఈవిషయమై కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలన్నారు. గ్రామంలో బుధవారం ఆయన మాట్లాడారు. పల్లె ప్రకృతి వనం పేరిట పనులు చేపట్టకుండానే సంబందిత అధికారుల అండతో రికార్డులను సృష్టించి సర్పంచ్ భర్త మహేందర్ బిల్లులు కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పనులు చేపట్టకుండానే చెక్కులపై తనను సంతకం చేయాలని తనపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. సంతకం చేయకుంటే అధికారులతో ఒత్తిడి తీసుకువచ్చి తనకు నోటీసులు పంపించారన్నారు.

ఎల్‌వోసీ అందజేత



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన ఓ బాధితుడికి వైద్య చికిత్స కోసం రూ.1లక్ష ఎల్‌ఓసీని బుధవారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. నాయకులు కాటిపల్లి వెంకటరెడ్డి, గడ్డం మల్లారెడ్డిలు ఉన్నారు.

బోధన్ గులాబీమయం



బోధన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు



పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

బోధన్‌టౌన్(బోధన్): పట్టణం బుధవారం గులాబీమయంగా మారింది. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తల సమావేశం బోధన్‌లో నిర్వహించడంతో, పార్టీ శ్రేణులు పట్టణంలో ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు, తోరాణాలు, గ్యాస్ బెలూన్‌లు ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలో ప్రధాన చౌరస్తాలు, రహదారులు ఎటూ చూసిన బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలే కనిపించాయి. కాగా సమావేశానికి వేలాది మంది పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. సమావేశంలో గాయని మధుప్రియ, సందీప్ బృందం, అష్ట గంగాధర్ పాడిన పాటలు, చేసిన డాన్సులు అందరిని అలరించాయి.

ముందస్తు అరెస్టులు..

బీఆర్‌ఎస్ సమావేశానికి ఎమ్మెల్సీ కవిత హాజరు కావడంతో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఎన్‌డీఎస్ఎల్ కార్మికులను, కాంగ్రెస్, బీజేపీ, వామపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

గజమాలతో ఎమ్మెల్సీకి సన్మానం

బోధన్‌లో బీఆర్‌ఎస్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కవితను నవీపేట్ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు పోచయ్య కవిత సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలి



మాట్లాడుతున్న హెచ్ఈవో గోవర్ధన్

రుద్రూర్: ఈ నెలాఖరులోగా లెప్రసీ సర్వే పూర్తి చేయాలని కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ అన్నారు. పోతంగల్‌లో ఆరోగ్య, ఆశ కార్యకర్తలకు బుధవారం ఎల్‌సీడీసీ సర్వేపై శిక్షణ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారికి పలు సూచలను, సలహాలు అందజేశారు. హెల్త్ సూపర్‌వైజర్‌లు సాయికుమారి, జ్యోతి, జయమ్మ, లెప్రసీ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	గదర్-2 (హిందీ) -11.20 6.15 ఓఎంజీ-2 (హిందీ) -2.55, 9.50
స్క్రీన్-2 -	గాంఢీ(తెలుగు) - 9.10 జైలర్ 12.30 భోళా శంకర్ - 3.50, 7.10, 10.30
స్క్రీన్-3 -	జైలర్ (తెలుగు) -11.15 2.40 6.05 9.30
స్క్రీన్-4 -	భోళా శంకర్ (తెలుగు) -12.00 బ్రో (తెలుగు) -3.20 ఉస్తాద్ (తెలుగు) -6.15 గదర్-2 (హిందీ) -9.30